వేతనాలకు తొలగిన అడ్డంకులు

- జిల్లాలో 99 శాతం మేరకు పూర్తయిన ఉపాధ్యాయుల మ్యాపింగ్
- మండలాల వారీగా బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ ద్వారా పూర్తి చేసిన ఎంఈవోలు
- ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను మ్యాపింగ్ చేసిన హెచ్ఎంలు
- రేషనలైజేషన్‌లో వేర్వేరు పాఠశాలలకు వెళ్లిన పోస్టుల్లో పని చేస్తున్న టీచర్లకు వేతన చెల్లింపుల్లో సమస్యలు తలెత్తకుండా పరిష్కారం
- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న 5,500 మంది ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపుల్లో అడ్డంకులు తొలగిపోయాయి. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టుల మదింపు (కేడర్ స్ట్రెంగ్త్) పూర్తి చేసిన విద్యాశాఖాధికారులు ఆయా పోస్టుల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులకు పరిష్కారం చూపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఎంఈవో-2 పోస్టు ద్వారా జిల్లాలో విద్యాశాఖ పరిధిలోని 18 మండలాలకు ఇద్దరేసి చొప్పున ఎంఈవోలు ఉన్నారు. ఎంఈవో-1, ఎంఈవో-2 పోస్టుల్లోకి కొత్తగా అధికారుల రాక, వేతనాలు చెల్లించే డ్రాయింగ్ అధికారాల బదలాయింపు ప్రక్రియతో ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంలో కొంత జాప్యం కలిగింది. అయితే ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన విద్యాశాఖ ఉన్నతాధికారులు మండలాల వారీగా ప్రతి ఒక్క ఎంఈవో పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రతి మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించు డ్రాయింగ్ అధికారాలను ఎంఈవో-1కు అప్పగించిన అధికారులు సంబంధిత ఎంఈవో పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ట్రెజరీ లాగిన్ ద్వారా బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. అదే విధంగా ఉన్నత పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మ్యాపింగ్ చేసుకుని, బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ పూర్తి చేశారు.


పాఠ్యాంశాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు (ఫైల్)

గత వారం రోజులుగా ప్రతి మండలంలోని ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు ఉపాధ్యాయుల మ్యాపింగ్ విధుల నిర్వహణలోనే తలమునకలై ఉన్నారు. గుంటూరు అర్బన్, రూరల్ మండల పరిధిలోని ఎంఈవో పరిధిలో గతంలో ఒక్క ఎంఈవోనే ఉపాధ్యాయులందరి వేతన బిల్లులు మంజూరు చేసేవారు. అయితే గుంటూరు అర్బన్, రూరల్ మండలాలను గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాలుగా విభజించడంతో గతంలో ఉన్న ఒక్క పోస్టు కాస్తా నాలుగు పోస్టులకు పెరిగింది. అదే విధంగా విద్యావ్యవస్థ పుట్టినప్పటి నుంచి ఉర్దూ మీడియం పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపు అధికారాలను కలిగి ఉన్న ఉర్దూ డీఐ డ్రాయింగ్ అధికారాలను ఎంఈవోలకే కట్టబెట్టడంతో ఉర్దూ పాఠశాలల పరిధిలో వేతనాల చెల్లింపుల్లో జాప్యం నెలకొంది. ఆయా మండలాల వారీగా రేషనలైజేషన్‌లో వెళ్లిన పోస్టులతో పాటు ఉర్దూ ఉపాధ్యాయులను కొత్తగా మ్యాపింగ్ చేయాల్సి రావడంతో వేతనాలు ఆలస్యమయ్యాయి. కాగా తుళ్లూరు, ఫిరంగిపురం, తెనాలిలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఎంఈవోలకు మ్యాపింగ్ చేసే విషయంలో సాంకేతికపరమైన సమస్యలు ఉత్పన్నం కావడంతో వాటిని ఉన్నతాధికారులకు పంపించారు.

మొత్తం మీద జిల్లాలో పని చేస్తున్న 5,500 మంది ఉపాధ్యాయుల్లో 99 శాతం మందికి వేతనాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించినట్లు డీఈవో పి. శైలజ చెప్పారు. మ్యాపింగ్ ప్రక్రియతో వేతనాలు ఆలస్యం కాగా, వచ్చేనెల నుంచి ఈ సమస్య పునరావృతం కాదని అన్నారు.

పన్నులు చెల్లించని వాహనాలపై జరిమానా

పట్నంబజారు: త్రైమాసిక పన్ను చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై ఆర్టీఓ శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి 274 వాహనాలపై కేసు నమోదు చేసి రూ. 20.31 లక్షలు జరిమానా విధించారు. ఈసందర్భంగా డీటీసీ షేక్ కరీం మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 7,586 వాహనాలు పన్నులు చెల్లించకుండా తిరుగుతున్నాయని, నిత్యం తనిఖీలు నిర్వహించి వాటికి జరిమానా విధిస్తామన్నారు. వాహన యజమానులు వారంతట వారే పన్నులు చెల్లిస్తే 50 శాతం పెనాల్టీతో చెల్లించవచ్చని, అధికారుల తనిఖీల్లో పట్టుబడితే త్రైమాసిక పన్నుకు 200 శాతం అధికంగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

చట్టం ఎవరికీ చుట్టం కాదు

- చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల పొత్తుతో ఒరిగేదేమీ లేదు
- ప్రభుత్వ సలహాదారు బత్తుల ధ్వజం



పర్చూరు (చినగంజాం): ప్రజాస్వామ్యంలో రాజు,పేద సమానమేనని చట్టం ఎవరికీ చుట్టం కాబోదని, మార్కెటింగ్, కోఆపరేటివ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. పర్చూరులో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దారి మళ్లించిన రూ.371 కోట్ల అవినీతిపై రెండేళ్లుగా పలు సంస్థలు దర్యాప్తు జరిపిన విషయం తెలిసిందేనన్నారు. సీఐడీ సేకరించినసాక్ష్యాధారాలతోనే ఆయన జైలు పాలయ్యారని బత్తుల అన్నారు. చంద్రబాబు పరామర్శ కోసం జైలుకు వెళ్లిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పొత్తుల గురించి ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు, లోకేష్‌లు వందల కోట్లు ప్రజాధనం లూటీ చేశారని విమర్శించిన పవన్‌కల్యాణ్ నేడు ఏమార్పు కోసం తండ్రి, తనయుల పల్లకీ మోసే బోయిగా మారారో చెప్పాలని ప్రశ్నించారు. తనపై సీబీఐ తదితర కోర్టుల విచారణలు జరగకుండా గత దశాబ్ద కాలంగా చంద్రబాబు స్టేలు తెచ్చుకొని కాలం గడుపుతున్న సంగతి పవన్ కళ్యాణ్‌కు కనిపించకపోయినా ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.

జడ్జిలపై ఎల్లో మీడియా దాడులు హేయం..

కోర్టు తీర్పులు తమకు అనుకూలంగా వస్తే సంతోషించడం, వ్యతిరేకంగా వస్తే జడ్జిలపైన, న్యాయ వ్యవస్థపైన ఎల్లో మీడియా ద్వారా దాడులు చేయించటం ఏ విష సంస్కృతికి నిదర్శనమో రెండు పార్టీ ల నాయకులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నాడు ప్రజారాజ్యం పార్టీకి లక్షలాది ప్రజలు ఓటు వేసి మద్దతుగా నిలబడితే సోదర త్రయం పార్టీని సోనియాగాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టారన్నారు. నేడు పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీని, కేడర్‌ను జైలులో ఉన్న చంద్రబాబుకు పాదాక్రాంతం చేశా రని బత్తుల ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ అప్పు చేస్తే నానా యాగీ చేసిన పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు దారి మళ్లించిన రూ.371 కోట్లు నిరుద్యోగులు ప్రజాధనం నేరంగా కన్పించకపోవడం దారుణమన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల అపవిత్ర పొత్తు వలన రాష్ట్రంలో ఒరిగేదేమీ ఉండబోదని మరోసారి జగన్‌మోహనరెడ్డి సీఎంగా గెలవడం ఖాయమన్నారు.

రసాయన రహిత పంటలతో ఆరోగ్యం

డీఎల్ఎంపీ మోహన్



మేదరమెట్ల: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటామని జిల్లా అధికారి (డీఎల్ఎంపీ) మోహన్ అన్నారు. మండల కేంద్రం కొరిశపాడులోని ఆర్‌బీకే కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. విత్తన శుద్ధికి బీజామృతాన్ని వాడాలన్నారు. దీని వలన మొక్కలో వేరుకుళ్లు రాకుండా ఉంటుందన్నారు. ఎక్కువ రోజులపాటు మొక్క ఆరోగ్యవంతంగా ఉంటాయని, తెగుళ్లు కూడా త్వరగా అశించవచ్చని తెలిపారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం, గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బీజామృతం తయారీ విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ప్రతినిధులు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ ప్రశాంత్

చీరాలటౌన్: వేరుశనగ సాగు చేసే రైతులు తమ పొలాల్లో పచ్చదోమలు, తెగుళ్ల నివారణకు పసుసురంగు జిగురు అట్టలు ఏర్పాటుచేసుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ ప్రశాంత్ సూచించారు. శనివారం మండలంలోని కావూరివారిపాలెంలో రైతులు సాగుచేస్తున్న వేరుశనగ పంటలను బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపకులు పరిశీలించారు. పంటలో తెగుళ్లు, దోమ ఉండటాన్ని గుర్తించి వీటి నివారణకు సూచనలు చేశా రు. శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు అందించే సూచనలు పాటించాలన్నారు. దీని వలన సాగు ఖర్చులు తగ్గడంతోపాటుగా క్రిమిసంహారక మందుల వినియోగం తగ్గి అధిక దిగుబడులు సాధిస్తారన్నారు. వేరుశనగలో తెగుళ్లు, దోమలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కే రమణారెడ్డి సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి

ఏపీ వైద్య ఆరోగ్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ ఫ్లోరెన్


వృద్ధురాలితో మాట్లాడుతున్న ఏపీ వైద్య ఆరోగ్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ ఫ్లోరెన్

కర్లపాలెం: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డెప్యూటీ డైరె క్టర్ ఏ.ఈ ఫ్లోరెన్ చెప్పారు. మండలంలోని చింతాయపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని తమ గ్రామంలోనే అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నదని చెప్పారు. ఈనెల 30నుంచి విడతల వారీగా అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందించటంతోపాటు ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వీరబ్రహ్మం, సీహెచ్‌వో నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ ఇసాక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జే.పంగులూరు: బైక్‌పై అతివేగంగా వెళ్తూ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని తక్కెళ్లపాడు రోడ్డులో జనకవరం చెరువు సమీపంలో శుక్రవారం రాత్రి జరగగా శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేర కు.. మండల పరిధిలోని పంగులూరు గ్రామానికి చెందిన కటికల క్రాంతి కిరణ్ (28) రెండేళ్లుగా మేదరమెట్ల సమీపంలోని గ్రోత్ సెంటర్‌లో ఫార్మ కంపెనీలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల నుంచి కళ్ల కలకలు ఉండటంతో పనికి వెళ్లలేదు. శుక్రవారం ఉదయం పనిమీద ఒంగోలు వెళ్లి సాయంత్రానికి ఇంటికి వచ్చాడు. తండ్రి కాంతారావు మాట వినకుండా రాత్రి 8.30 గంటల సమయంలో ఇంటి వద్ద నుంచి తన బైక్‌పై డ్యూటీకి బయలుదేరాడు. డ్యూటీకి ఆలస్యం అవుతుందని తక్కెళ్లపాడు రోడ్డు వైపుగా గ్రోత్ సెంటర్‌కి బయలుదేరాడు. జనకవరం రోడ్డు వద్ద ఉన్న మలుపు వద్ద ఎదురుగా ఉన్న కరెంట్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈప్రమాదంలో తలకు ధరించిన హెల్మెట్ కూడా పగిలిపోయింది. తలకు తీవ్ర గాయాలయ్యా యి. ఆ సమయంలో ఎవరూ ఈ ప్రమాదాన్ని గమనించలేదు. శనివారం ఉదయం పొలం వచ్చిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై తిరుపతిరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తల్లిదండ్రులు విలపిస్తున్నారు.

అర్హత సాధించిన 389 మంది ఎస్‌ఐ అభ్యర్థులు





అభ్యర్థి ఛాతి కొలతలను పర్యవేక్షిస్తున్న గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు ,పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి

నగరంపాలెం: గుంటూరు పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో ఎస్‌ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు, పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పరీక్షలను పర్యవేక్షించారు. తొలుత అభ్యర్థుల ఒరిజినల్/ నకళ్ల ధృవీకరణ పత్రాలను నిశితంగా పోలీస్ అధికార/ సిబ్బంది పరిశీలించారు. అనంతరం బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలతలను నమోదు చేసుకున్నారు. 100, 1,600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. పురుష అభ్యర్థులు 667 హాజరవ్వగా, 389 ఉత్తీర్ణత సాధించారు. గుంటూరు తూర్పు ఏఎస్పీ ఎన్.షెల్కే, ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ, డీఎస్పీలు రవిచంద్ర (దిశ పీఎస్ పల్నాడు జిల్లా), శ్రీనివాసరావు (డీసీఆర్‌బీ), చంద్రశేఖర్ (ఏఆర్), నగరంపాలెం పీఎస్ సీఐ హైమారావు, ఐజీ కార్యాలయపు సీఐ సుధాకర్, ఆర్‌ఐలు, సీఐలు, ఎస్‌ఐలు, మినిస్ట్రీయల్ సిబ్బంది పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న ఎస్‌ఐ అభ్యర్థులు

నేడు స్మృతి వనంలో వావిలాల జయంతి వేడుకలు

సత్తెనపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మభూషణ్, సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్య 118వ జయంతి వేడుకలు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల వావిలాల స్మృతి వనంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు కార్యాలయ వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. వేడుకలకు మంత్రితో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి తదితరులు హాజరవుతారని పేర్కొన్నాయి. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, వావిలాల అభిమానులు హాజరై విజయ వంతం చేయాలని కోరాయి.

మొక్కలు నాటడం, చెట్లు పెంచడం అందరి బాధ్యత

జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు



మాట్లాడుతున్న రామచంద్రరావు

సత్తెనపల్లి: ఓజోన్ పొర విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, చెట్లు పెంచడంలో బాధ్యతగా ఉండాలని పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు సూచించారు. ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర వసతి గృహంలో శనివారం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, ఓజోన్ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జాన్సన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఓజోన్ పరిరక్షణ ప్రాధాన్యం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూమిపై జీవరాశి మనుగడకు ఓజోనే కారణమని చెప్పారు. సమస్త జీవకోటికి ఓజోన్ పొర రక్షణ కవచమని, దాన్ని కాపాడుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి మాట్లాడుతూ ఓజోన్ పొర విచ్ఛిన్నం వల్ల ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నిటిపై వ్యతిరేక ప్రభావం పడుతుందని తెలిపారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ వారసులకు ఆస్తులు ఇవ్వకపోయినా ఎలాగోలా బతికేస్తారు, కానీ ఆక్సిజన్ లేకపోతే బతకలేరని తెలిపారు. మొక్కలను నాటుదాం, ఆక్సిజన్ ఆస్తిగా ఇద్దాం అంటూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నానో ఎరువులతో రైతులకు అధిక లాభాలు



మాట్లాడుతున్న ఇఫ్‌కో సంస్థ జనరల్ మేనేజర్ జగన్‌మోహన్‌రెడ్డి

నరసరావుపేట: నానో యూరియా, డీఏపీల వాడకం వల్ల రైతులకు ఖర్చుతగ్గి అధిక లాభం చేకూరుతుందని ఇఫ్‌కో జనరల్ మేనేజర్ డాక్టర్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రకాష్‌నగర్‌లోని జీడీసీసీ బ్యాంకు ఆవరణలో శనివారం నానో ఎరువులపై పీఏసీఎస్ ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అర లీటరు బాటిల్ ఒక బస్తాతో సమామనమని చెప్పారు. ఆ సంస్థ రాష్ట్ర మేనేజర్ టి.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం, పోషక విలువల గురించి ఉద్యోగులు తెలుసుకొని రైతులకు తెలియచెప్పాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఎరువుల వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వీటి ద్వారా పండిన పంటల్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు.


సాక్షి గుంటూరు

ఆదివారం । 17 । సెప్టెంబర్ । 2023



హుండీ లెక్కింపు

తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండలం పెదకొం డూరులో శ్రీ కనకపుట్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు శనివారం జరిగింది. రూ.4 లక్షల 89 వేల ఆదాయం వచ్చింది.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2,618 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 136 క్యూసెక్కులు వదిలారు.



నేడు వడ్లమూడికి డిప్యూటీ సీఎం

చేబ్రోలు : వడ్లమూడిలో నిర్మించిన వైఎస్సార్ షాదీఖానా భవనాన్ని ఆదివారం ప్రారంభించను న్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

ప్రతిమదీ మురిసేలా

చిట్టి చేతుల్లో మట్టి గణపతులు | నంబూరు వివా ది స్కూల్లో ప్రతిమల తయారీ



మాట్లాడుతున్న ఏఎస్పీ సుప్రజ వేదికపై వీవీఐటీ చైర్మన్ విద్యాసాగర్, సాక్షి బీఎం గోపి, బ్యూరో ఇన్‌చార్జి రమేష్, యాడ్స్ ఏజీఎం వెంకటరెడ్డి, వివా ద స్కూల్ ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, ఐబీ ప్రోగ్రాం హెడ్ కనకమాధవి



విజేతలతో ఏఎస్పీ సుప్రజ, వీవీఐటీ చైర్మన్ విద్యాసాగర్ తదితరులు

- సాక్షి మీడియా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- పర్యావరణ పరిరక్షణ కోసమే మహత్తర కార్యక్రమం

పెదకాకాని: సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త నిర్వహ ణలో శనివారం నంబూరు వివా ది స్కూల్‌లో నిర్వ హించిన చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి కార్యక్ర మానికి అనూహ్య స్పందన లభించింది. భారీగా విద్యార్థులు తరలివచ్చారు. మట్టి గణపతులను తయారు చేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. సాక్షి గుంటూరు బ్రాంచి మేనేజర్ గోపి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చేదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. విద్యాసం స్థల్లో పిల్లలకు నీటి, శబ్ద, వాయు కాలుష్యంపై అవ గాహన కల్పించాలన్నారు. తద్వారా కాలుష్య నివా రణకు చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఇంటిలోని తల్లిదండ్రులు, బంధువులకు ఆ విషయాలపై అవగాహన కల్పిస్తారని వివరిం చారు. కాలుష్య నివారణపై కథల రూపంలో బోధిస్తే సత్ఫలితాలు ఉంటాయని ఉపాధ్యా యులకు సూచించారు. చిన్నారులకు వినా యక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుధ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాలతో వాతావరణం కలుషితం అవుతోందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని, రసాయన విగ్రహాలను నివారిం చాలని సూచించారు. మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అదేనని స్పష్టం చేశారు. అనంతరం మట్టి గణపతి ప్రతిమల తయారీపై విద్యార్థులకు శిక్షణ, పోటీ నిర్వహించారు. విజేతలుగా నిలిచిన 12 మం దికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అం దజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన, చిన్నారుల ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యా సాగర్, సాక్షి యాడ్స్ ఏజీఎం జి.వెంకటరెడ్డి, మంగళగిరి యూనిట్ మేనేజర్ గోపీ, బ్యూరో ఇన్‌చార్జి డి. రమేష్ బాబు, వివా ది స్కూల్ ప్రిన్సిపల్ సీహెచ్ సరళ, ఐబీ ప్రోగ్రాం హెచ్.కనకమాధవి, 600 మంది చిన్నారులు పాల్గొన్నారు. వీవీఐటీ ఆర్ట్స్ టీచర్ షంషద్ హుస్సేన్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.



ప్రతిమల తయారీ శిక్షణకు తరలివచ్చిన విద్యార్థులు



బహుమతులు అందిస్తున్న ఏఎస్పీ సుప్రజ
చిత్రంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుధ

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

District sponsor
VIVA THE SCHOOL BY VVIT

ఆంధ్రప్రదేశ్ ANDHRA PRADESH
AP Pollution Control Board

విజేతలు వీరే..

మట్టి గణపతి విగ్రహాల తయారీలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. ప్రథమ బహుమతి కార్తీక్ ప్రసాద్(వివా ది స్కూల్), ద్వితీయ బహుమతి బాలచందు(ఆక్స్‌ఫర్డ్ స్కూల్), తృతీయ బహుమతి సమ న్విత(వివా ది స్కూల్) గెలుచుకు న్నారు. ఆ తర్వాత వరుస్థానాల్లో మేఘన(వివా ది స్కూల్), రిచర్డ్స్ గ్లౌ (ఆక్స్‌ఫర్డ్ స్కూల్), గోవర్ధన్(ఆ క్స్‌ఫర్డ్ స్కూల్), అక్షయ(వివా ది స్కూల్), ఊహ అనూహ్య(వివా ది స్కూల్), రత్నకుమారి(వివా ది స్కూల్), నిరీక్షణ్(వివా ది స్కూల్), చిన్మయి(వివా ది స్కూల్) నిలిచారు.

మట్టి గణపతినే పూజిస్తాం

మట్టితో చేసిన గణపతినే పూజిస్తాం. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తాం. మట్టితో విగ్రహాలు ఎలా తయారు చేయాలో నేర్పించారు. ఆనందంగా ఉంది. మా తల్లిదండ్రులకు, బంధువులకు మట్టి ప్రతిమలనే పూజించాలని చెబుతాం.

– కార్తీక్ ప్రసాద్, 6వ తరగతి విద్యార్థి, వివా ది స్కూల్

పర్యావరణానికి మేలు



మట్టి బొమ్మలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా జల కాలుష్యం తగ్గుతుంది. పర్యావరణానికి మేలు జరు గుతుంది. చిన్నారులకు మట్టి గణపతి ప్రతిమల తయారీపై శిక్షణ ఇవ్వడం శుభపరిణామం.

– ప్రియ, ఉపాధ్యాయిని, వివా ది స్కూల్

మధురానుభూతి



మా చిన్నతనంలో మట్టి ప్రతి మలు తయారు చేసేవాళ్లం. అదో మధురానుభూతి. ఈ సీజన్‌లో మట్టి పిసికి విగ్రహం తయారు చేయడం ద్వారా కొన్ని వ్యాధులు నయమవుతాయని పూర్వీకులు చెప్పేవారు. చిట్టి చేతులు మట్టి బొమ్మలు తయారు చేస్తుంటే మది పులకించింది.

– రేకంధార్‌గాంధీ, తెలుగు ఉపాధ్యాయుడు, వివా ది స్కూల్

ప్రకృతికి రక్ష

మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారానే ప్రకృతిని కాపాడుకోగలం. చిన్నారులతో మట్టి గణపతులను తయారు చేయించడం భేష్. జల, వాయు కాలుష్యాన్ని నివారించేందుకు ఇది దోహద పడుతుంది.

– కనకమాధవి ఐబీ ప్రోగ్రాం, హెడ్ వివా ది స్కూల్

భావితరాలకు మేలు



మట్టితో వినాయక ప్రతిమలు చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించు కోగలం. దీనిద్వారా భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. ప్రకృతిని కలుషితం కాకుండా చూసుకోవడం మనందరి బాధ్యత. ఇది చిన్ననాటి నుంచే నేర్పించాలి.

– లక్ష్మీ అపర్ణ, ఉపాధ్యాయిని, వివా ది స్కూల్

పర్యావరణ సమతుల్యానికి దోహదం

మట్టి వినాయక విగ్రహాల తయారీ పర్యావరణ పరిరక్ష ణకు దోహదపడుతోంది. మట్టి గణపతి ప్రతిమలను పూజించడం ద్వారా నీరు, భూమి కలుషితం కాకుండా కాపాడుకోగలమని చిన్నతనంలోనే పిల్లలకు అవ గాహన కల్పించాలి. ఫలితంగా రానున్న తరాలు రసా యన విగ్రహాలకు దూరంగా ఉంటాయి. మట్టి ప్రతిమల తయారీపై శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

– చదలవాడ సరళ, ప్రిన్సిపాల్ వివా ది స్కూల్

కృతజ్ఞతలు



చిన్నారులకు మట్టి వినాయ కుడి తయారీ విధానం నేర్పించిన సాక్షి మీడియా, కాలుష్య నియంత్రణ మండ లికి కృతజ్ఞతలు. పిల్లలకు మట్టి గణపతి విగ్రహాల వల్ల కలిగే మేలును వివరించడం శుభపరిణామం.

– లక్ష్మీలత, మ్యూజికల్ ఉపాధ్యాయిని, వివా ది స్కూల్

న్యూస్‌రీల్

నేడు మెగా సెల్ఫీ క్యాంపు



నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భాగంగా ఆదివారం 3 వేల మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహిస్తు న్నామని, క్యాంప్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. శనివారం బీఆర్ స్టేడియంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0 మెగా సెల్ఫీ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదే శాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో నగరంలోని విద్యార్థులు, యువత గత రెండు రోజుల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారని, ఆదివారం బీఆర్ స్టేడియంలో 3 వేల మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెగా క్యాంప్ జరిగే స్టేడియం పరిసర ప్రాంతాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఎంహెచ్‌ఓని, తాగునీటి సదుపాయం కల్పించాలని ఎస్ఈని ఆదేశిం చారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భారీగా ప్రజలు పాల్గొని, తమ ఫోన్ ద్వారా సెల్ఫీ తీసి యాప్‌లో అప్ లోడ్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే గుంటూరు నగరానికి మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని వెల్లడించారు.

ఎన్ఎంఎంఎస్ దరఖాస్తు గడువు పెంపు

నరసరావుపేట ఈస్ట్: జాతీయ ప్రతిభ అన్వే షణ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు ఈనెల 25వ తేదీ వరకు గడువు పొడిగించి నట్టు ఇన్‌చార్జి డీఈఓ ఎం.వెంకటేశ్వరరావు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను డిసెంబర్ 3న రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ డివి జన్ కేంద్రాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల లోపు ఉన్న విద్యా ర్థులు పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. పరీక్ష రుసుం ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రేపు 'స్పందన'కు విరామం



బాపట్ల : వినాయక చవితి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు కావడంతో స్పందన కార్యక్రమం తాత్కాలికంగా నిలుపుదల చేశామని జిల్లా కలె క్టర్ పి. రంజిత్ బాషా శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. అర్జీలు ఇవ్వడానికి సోమవారం రోజున కలెక్టరేట్‌కు ఎవరూ రావద్దన్నారు. జిల్లా ప్రజలంతా ఈ విష యాన్ని గమనించాలని ఆయన కోరారు.

కాపునేస్తం.. ఆపన్నహస్తం



నమూనా చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, కావటి, రాము, సజిల తదితరులు

- జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీక్రిస్టినా
- జిల్లాలో 17,347 మందికి లబ్ధి
- రూ.26.02 కోట్ల మేర ప్రయోజనం

గుంటూరు వెస్ట్: అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా చెప్పారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాపు నేస్తం నాలుగో విడత నగదు బదిలీని బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రజాప్ర తినిధులు, అధికారులు వర్చువల్ విధానంలో వీక్షించారు. ఈ సందర్భంగా హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రస్తుతం కాపునేస్తం ద్వారా జిల్లాలో 17,347 మంది మహిళలకు రూ.26.02 కోట్ల సాయం అందుతోందన్నారు. జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాం జనేయులు (లాల్‌పురం రాము) మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కాపులకు లబ్ధి చేకూర్చ లేదన్నారు. కాపులను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని పేర్కొన్నారు. కాపులతోపాటు వారి పిల్లలకు కూడా జగనన్న విద్యా దీవెన, అమ్మఒడి పథకాలు అందిస్తూ ఉజ్వల భవిష్య త్తుకు ముఖ్యమంత్రి పునాదులు వేస్తున్నార న్నారు. అనంతరం క్రిస్టినా, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, కుమ్మరి, శాలివా హన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషో త్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పఠాన్ ముంతాజ్, డెప్యూటీ మేయర్ షేక్ సజిల లబ్ధిదారులకు నమూనా చెక్కును అందించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాభాయి, సోషల్ వెల్ఫేర్ డీడీ మధు సూదనరావు, చేనేత జౌలి శాఖ జేడీ డి.వనజ, అధికారులు పాల్గొన్నారు.

కాపులకు అండగా సీఎం జగన్

వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా



పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా చెప్పారు. గుంటూరులోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. కాపు నేస్తం నాలుగవ విడతలో భాగంగా రూ. 500 కోట్లు విడుదల చేయడం ద్వారా లక్షలాది మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. దీనిలో భాగంగా గుంటూరు జిల్లాలో 17 వేల మందికి రూ. 26.02 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు కాపులను అన్ని విధాలుగా మోసం చేశారని, సీఎం జగన్ కాపులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చినా ప్రజలు సీఎం జగన్ పాలనపై నమ్మకంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టడం తథ్యమన్నారు.

గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సపత్



లక్ష్మీపురం: ప్రతి ఏటా రైల్వే శాఖ ఉత్తర్వుల మేరకు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్‌లు, రైల్వే ప్రాంగణాలలో స్వచ్ఛా పఖ్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ అన్నారు. స్థానిక గుంటూరు రైల్వే స్టేషన్‌లో శనివారం స్వచ్ఛా పఖ్వాడ్‌లో భాగంగా మొదటి రోజు స్వచ్ఛా సపత్ (ప్రతిజ్ఞ) కార్యక్రమం డీఆర్‌ఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. రైల్వే స్టేషన్‌లలో పరిశుభ్రతను మెరుగుపరచాల్సిందిగా తెలియజేశారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో ప్రతిజ్ఞ చేసి ప్లాట్‌ఫారం-1లో పరిశుభ్రత పై ర్యాలీ, అవగాహన కల్పించి నుక్కడ్ నాటకంను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం శ్రీనివాస్, సైమన్, సీనియర్ డీఎంఈ ఎం. శ్రీనివాస్, సీనియర్ డీపీఓ షాహబాజ్ హనూర్, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్, డీసీఎం కమలాకర్‌బాబు పాల్గొన్నారు.

'శ్రేష్ట'లో ప్రయోగాత్మకంగా యంత్ర ప్రదర్శన

పనితీరు అద్భుతమన్న జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు

కొల్లిపర(తెనాలి): పంట చేలల్లో ఒకేసారి కలుపు, చీడ పురుగు నివారణకు నూతనంగా వచ్చిన ఆటోమేటిక్ 'వీ బోట్' రోబోటిక్ యంత్ర పరికరాన్ని శనివారం కొల్లిపరలో గల శ్రేష్ఠ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీలో ప్రదర్శించారు. వ్యవసాయ అధికారులు, రైతుల సమక్షంలో ప్రయోగాత్మకంగా చేసిన ఈ ప్రదర్శనలో రోబోటిక్ యంత్ర పరికరం పనితీరు అద్భుతంగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ప్రశంసించారు. విద్యుత్ ఆధారంగా పనిచేస్తున్న ఈ యంత్రంతో ఎలాంటి కాలుష్యం ఉండదన్నారు.



యంత్రం పనితీరును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు

హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ 'ఫార్మ్‌సాథి' ఈ యంత్రాన్ని రూపొందించింది. అరటి, సీతాఫలం తోటల్లో ఆటోమేటిక్‌గా కలుపు, చీడపురుగు నివారణకు అవసరమైన టిల్లర్, గుంటక, స్ప్రేయర్, కల్టివేటర్‌తో పనిచేసే విధానాన్ని కంపెనీ మార్కెటింగ్ డైరెక్టర్ బి.శ్రావణ్ వివరించారు. ఈ పరికరంతో వ్యవసాయ కూలీల ఖర్చు 60-80 శాతం తగ్గుతుందనీ, 20-30 శాతం పంట దిగుబడి, సమర్థత పెరుగుతుందని వెల్లడించారు. ఇలాంటి పరికరాలు మరిన్ని రావాలన్న ఆకాంక్షను జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు వ్యక్తం చేశారు. తెనాలి ఏడీఏ ఉషారాణి, ఏవో వెంకట్రావు, శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ నెర్ల కుటుంబ రెడ్డి, డైరెక్టర్ ఉయ్యూరు సాంబిరెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొంతు గోపాలరెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన అతివేగం

తాడేపల్లిరూరల్: అతివేగంగా వస్తున్న ఓ టిప్పర్ లారీ ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న తాత మనవడిని గుద్దడంతో మనవడు అక్కడికక్కడే మృతి చెందగా, తాతయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉండవల్లి సెంటర్‌లోని న్యూ బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదం గురించి పోలీసులు వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం సీతానగరం బోటు యార్డు వైపు నుంచి ఉండవల్లి సెంటర్ వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనంపై వస్తున్న తాతా మనవళ్లను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తాడేపల్లికి చెందిన గెరబోయిన నాగరాజు, గంగ దంపతుల ఏకైక కుమారుడు చైతన్య (5) సీతానగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో నర్సరీ చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం చైతన్య అతని తాతయ్య తాడిశెట్టి నాగరాజు తన ద్విచక్ర వాహనంపై మనవడిని తీసుకు వచ్చేందుకు సీతానగరం వెళ్లి వస్తుండగా న్యూ బ్రిడ్జి వద్దకు వచ్చే సరికి అతివేగంగా వస్తున్న టిప్పర్ లారీ గుద్దింది. ఈ ప్రమాదంలో గెరబోయిన చైతన్య లారీ టైర్ల కిందపడగా, ఒక టైరు శరీరంపై ఎక్కిదిగడంతో శరీరం నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. తాతయ్య నాగ రాజు ఎడమవైపుకు పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు.

పౌల్ట్రీ ఫాంలో బాలికకు ప్రమాదం

ప్రమాదవశాత్తూ మిషన్‌లో పడి విరిగిన బాలిక కుడి చెయ్యి

ప్రత్తిపాడు: పౌల్ట్రీ ఫాంలో జరిగిన ప్రమాదంలో మిషన్‌లో పడి ఓ బాలిక కుడి చెయ్యి విరిగిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఈస్ట్‌గోదావరి జిల్లా అమలాపురానికి చెందిన కొరిమిల్లి విశ్వనాథం, నాగమణి దంపతులు తమ ఇద్దరు ఆడపిల్లలతో కలిసి కూలీ పనుల నిమిత్తం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెం గ్రామానికి వచ్చారు. అదే గ్రామంలోని వెంకట రమణ పౌల్ట్రీఫాంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ అక్కడే పనులు చేసుకుంటుండగా, పెద్ద కుమార్తె కొరిమిల్లి నాగసింధు పదవ తరగతి పూర్తి చేసి ప్రస్తుతం ఓపెన్ ఇంటర్ చదువుతుండగా, చెల్లెలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. కొన్నేళ్ల కిందట తండ్రి విశ్వనాథం చనిపోవడంతో కంపెనీ క్వార్టర్స్ లోనే ఉంటూ తల్లి తన కుమార్తెలిద్దరినీ తన రెక్కల కష్టంతో పోషించుకుంటోంది. అయితే ఈ నెల 14వ తేదీ రాత్రి సుమారు పన్నెండు గంటల సమయంలో తల్లి కూతురైన నాగసింధుకు ఫోన్ చేసి కళ్లు మంటలుగా ఉన్నాయని, టీ పెట్టుకుని రమ్మని చెప్పింది. దీంతో నాగసింధు టీ తీసుకుని కంపెనీలో పని చేస్తున్న తల్లి వద్దకు తీసుకువెళ్లి ఇవ్వడంతో టీ తాగేందుకు తల్లి బయటకు వెళ్లింది. అదే సమయంలో అక్కడ కొత్తగా ఉన్న మిషనరీపైన నాగసింధు కుడి చెయ్యి పెట్టడంతో ప్రమాదవశాత్తూ చెయ్యి మిషన్‌లోకి పడింది. దీంతో చెయ్యి విరిగింది. గమనించిన స్థానికులు బాలికను పక్కకు లాగారు. విషయం తెలుసుకున్న తల్లి కంపెనీ సూపర్‌వైజర్ సజ్జా రమేష్ సహకారంతో స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక అక్కడ చికిత్స పొందుతోంది. బాలిక ఘటనపై లేబర్ శాఖ, పరిశ్రమల అధికారులు శనివారం విచారణ చేపట్టారు.



ప్రమాదంలో విరిగిన బాలిక చెయ్యి

బాడీబిల్డింగ్ పోటీల్లో రవికి రజతం

గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఫిలిప్పీన్స్‌లోని సెబూలో ఈ నెల 13 నుంచి జరుగుతున్న మిస్టర్ ఏషియా బాడీ బిల్డింగ్ పోటీల్లో గుంటూరుకు చెందిన నిశ్శకంరరావు రవి కుమార్ రజత పతకం సాధించారు. శనివారం రాత్రి జరిగిన హోరాహోరీ ఫైనల్స్‌లో తృటిలో బంగారు పతకం చేజార్చుకున్నారు. 70-75 కేజీల విభాగంలో రవికి ఈ పతకం దక్కింది. భారత్ నుంచి మొత్తం నలుగు మాత్రమే పాల్గొన్న ఈ పోటీల్లో తెలుగు రాష్ట్రాల నుంచి రవి ఒక్కడే కావడం గమనార్హం. ఏషియా బాడీ బిల్డింగ్ పోటీల్లో 2018 కాంస్యం, 2019లో రజత పతకాలు సాధించాడు. ఇప్పుడు కూడా సాధించిన రజతంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ బాడీ బిల్డర్‌కు దక్కని గౌరవం దక్కించుకున్నాడు. దివంగత మంత్రి గౌతంరెడ్డి ప్రోత్సాహంతో ఆర్జా స్టీల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ తోపాటు రాము కూడా తనకు ఎంతో సహకారమందించాడని రవి సాక్షికి తెలిపారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ Long Term EAMCET (MPC-BiPC) APOSS ద్వారా డైరెక్ట్-10th/ఒకేసం॥లో ఇంటర్‌లకు దూరవిద్యా ద్వారా BA/ B.Com/B.Sc/M.A/M.Com/ M.Sc/ MBA/ MCAలకు శ్రీవర్షిని కోచింగ్‌సెంటర్ 2/6, బ్రాడీపేట, గుంటూరు. 9440214612

■ డైరెక్ట్ 10th, ఒకే సంవత్సరంలో ఇంటర్ APOSS ద్వారా గవర్నమెంట్ అప్రూవడ్ యూనివర్సిటీస్ (ఏసీ డిగ్రీ / PG, B.Ed / LLB / B.Tech / P.hd etc). పాస్ గ్యారెంటీ గైడెన్స్. 97042 77776

■ స్కాలర్స్ ITI గుంటూరు కాలేజీ ప్రారంభించి 30 సం॥ & భారత ITI పొన్నూరు కాలేజీ ప్రారంభించి 35 సం॥ సందర్భంగా ఫీజులో 20-50% రాయితీతో సీట్లు ఇవ్వబడును. 9440751721

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీదివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

REAL ESTATE

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సెల్: 9848986831

■ రామచంద్ర కన్‌స్ట్రక్షన్స్ & మానేపల్లి శివ బిల్డర్స్: ఇళ్ళ స్థలాలు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన, అమ్మదలచిన సంప్ర॥ అన్ని శుభకార్యాలకు శాకాహార రుచిగల వంటకాలు.శివ. 9885681779

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య మరియు అన్నివెంచర్‌ప్లాట్లుఅమ్మదలచిన. 9848778955

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, పెనిగండ్ల, లగడపాడు, పెదకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9482770739

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యకరా-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 99891 57441, 97047 98098.

HOUSE FOR SALE

■ గుంటూరు, నగరాలు తూర్పు G+1 హౌస్ 65 లక్షలకు అమ్మబడును. మీరు ఇల్లు నివాసస్థలము మరియు గ్రూప్‌హౌస్, గుంటూరు సిటీలో కొనదలచిన, అమ్మదలచినవారు సంప్ర॥ 7095020578

FLAT FOR SALE

■ 2 BHK Flat 301,D.బ్లాక్ 1150 sft శివగ్రీన్‌వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ, గోరంట్ల, GNT విశాలమైన కార్ పార్కింగ్+ & ACs తో సహా 40 లక్షలు ఫిక్స్‌డ్. నో బ్రోకర్స్.డైరెక్ట్ పార్టీ. సంప్ర॥ 9848321232

■ గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 8వలైను మెయిన్‌రోడ్‌లో పాయింటీ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

■ గుంటూరు విద్యానగర్ 4/3 లైన్ లిగసి హైట్స్ 2530 చదరపు అడుగులు 3BHK అన్ని వసతులు గల ఫ్లాట్స్ అమ్మకము. సంప్ర : 93976 08585, 99850 00673

■ Ready to Occupation full finished 2BHK Flat's Green Park apartment, Nallapadu, 1230Sq.ft All are East Facing RERA, SNI Approved. 9292456799

■ గుంటూరు గోరంట్ల హోసన్నా మందిరం వెనుక నెక్స్ జన్ కిడ్స్ స్కూల్ ప్రక్కన గౌతమ్ హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో 1200చ.అ. 2BHK (E&W) ఫ్లాట్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. రెడీ టు ఆక్యుపై. 99894 88410

■ కొత్తగా నిర్మించబడిన డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. 2400 Sft, ఫస్ట్ ఫ్లోర్, కార్ పార్కింగ్ కలదు. కార్తికేయ రెసిడెన్సీ సెకండ్ లైన్, LIC కాలనీ, స్తంభాల గరువు, గుంటూరు. ఫోన్: 73828 58479, 81064 79204

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft) Westఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్. అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ వర్ధిణినివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్: 9848110543, 7093609070

LAND FOR SALE

■ పొలం అమ్మబడును. నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలంలోని పూర్తి నీటి వసతితో రాళ్ళపాడు ప్రాజెక్ట్ వద్దగల 20 ఎకరాల పొలం అమ్మబడును. ధర. ఎకరం 6 లక్షలు ✆ 91009 61335

■ మాచర్ల పట్టణ పరిధి గుంటూరు రోడ్డు కొత్తగా విస్తరణ జరుగుతున్న హైవే రోడ్డుకు 3వబిల్ దాటిన తరువాత సర్వే నెంబర్ 239, 240, 251లో 12ఎకరాల మెట్ట భూమి అమ్మకమునకు కలదు. 9247870419, 9849634955

LEASE / SALE

■ తెనాలి-బుర్రిపాలెంరోడ్‌లో గుప్తా కాలేజ్ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా/విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు, పగలగొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ ఒకే పెట్టుబడిపై 8 ఆదాయాలు+ప్రాపర్టీ, అద్దంకి టు ముండ్లమూరు మండలంలో అవకాడో మహాగని శ్రీగంధం 5సం॥ల నుండి జీవితాంతం సంవత్సరానికి లక్షలలో ఆదాయం 94905 17066

■ పాతగుంటూరు బాలాజీనగర్ 7th లైన్‌లో 130 చ॥గ॥, 200 చ॥గ॥ స్థలాలు అమ్మకంనకు కలవు. సంప్రదించండి. 9490398130

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రాఘవ జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ఫ్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK : 73824 22777, 94942 87778

■ ప్రభుత్వ మరియు బ్యాంక్ ఉద్యోగులకు మాత్రమే విజయవాడ బెంజిసర్కిల్ నుండి కేవలం 6 కి.మీ దూరంలో ప్రపోజ్డ్ 200 Ft ఔటర్ రింగ్‌రోడ్‌కు ఆనుకొని 12 ఎకరాల CRDA గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర: 99666 66034

■ గోరంట్ల, ఇన్నర్‌రింగ్‌రోడ్డు Phase-1లో బిల్డింగ్స్ మధ్య 67x49 కొలతలు కలిగిన 337 చ.గ. కమర్షియల్ సైట్ మరియు రోడ్ ఫేసింగ్‌లో 50 చ.గ. కమర్షియల్ ప్లాట్లు 6 అమ్మకమునకు కలవు. 9866030052, 9704852952

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి ముఖ ద్వారమైన సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌కు 28.మీ దూరంలో మున్సిపాలిటీ పరిధిలోని NH హైవే ఫేసింగ్ ఆనుకొని 2, 3 సెంట్లతో మంచి కొలతలు కలిగిన ఇళ్ళ స్థలాలు అందరికి అందుబాటు ధరలో కలవు. సం॥ 9846311286, 8555045699

■ అద్దంకి దగ్గర 100 ఎకరాలు-22 సెంట్లు 98 శ్రీగంధం మొక్కలు 6.5లక్షలు. 5సం॥లు మొక్కలు. మేదరమెట్లలో 150ఎకరాలు మెగాగేటెడ్ కమ్యూనిటీ గజం5900, హౌస్33లక్షలు. ✆ 93904 51999.

■ గుంటూరు సాయి జనచైతన్య హౌసింగ్, గుంటూరు, గోరంట్ల, పెదకాకాని, పెనిగండ్లలో ప్లాట్స్ అమ్మబడును. & కొనబడును. ఫోన్: 90300 05005, 90006 30146

TO-LET

■ కొరిటెపాడు రామన్నపేట మెయిన్‌రోడ్, లక్ష్మీ పురం Exit, 3BHK ఇండిపెండెంట్ హౌస్ N/F కార్‌పార్కింగ్, అన్నివసతులతో అద్దెకు కలదు 9848304099, 9951204099

■ గుంటూరు: A.T. అగ్రహారం: చుట్టుగుంట దగ్గరలో 3 బెడ్రూం గ్రౌండ్ & 1వ ఫ్లోర్ కొత్త బిల్డింగ్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. 9010859208, 9866802619

■ గుంటూరు AT అగ్రహారం 7వలైను చివర 2BHK ఉత్తరం ఫేసింగ్ 1000 sft, 2nd ఫ్లోర్ లిఫ్ట్ కలదు. క్రిస్టియన్ ఫ్యామిలీకి మాత్రమే అద్దెకు ఇవ్వబడును 9110343877

■ 1) 900 Sft గ్రౌండ్ ఫ్లోర్ వ్యాపార అవసరాలకు (గోడౌన్, ఆఫీసు హోల్‌సేల్ మెడికల్) 2) 2B/R పోర్షన్ 1st ఫ్లోర్ రెసిడెన్షియల్ కోసం బ్రైలుపేట 1/3 పరమహంస విహార్, GNT. సంప్ర: 9440477888.

SERVICES

BUSINESS OFFER

■ Gamgana Flutures కంపెనీలో కేవలం అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే గొప్ప అవకాశం, డైలీ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, Dont Miss సంప్ర॥ 7396065388

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహర మహల్ ఎదురుగా, LVR క్లబ్‌ప్రక్కనగుంటూరు.9866222717,9848183887

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338

HOMECARE SERVICE

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) 24 గం॥లు వృద్ధులను, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి పనిమనుషులను మీ ఇంటికి పంపగలము ✆ 95420 855 88, 95423 05588

MARRIAGE SERVICES

■ క్రైస్తవ, హిందూ, మాలల వివాహ పరిచయ వేదిక కళ్యాణమాల: 18-09-2023 సోమవారం ఉ. 10 గం.- మ. 1 గం. వరకు. సెయింట్ మాథ్యూస్ లూథరన్ చర్చి, హిందూ కాలేజీ వెనుక, గుంటూరు. ✆ 94412 41468

OLD AGE HOME

■ రామకృష్ణ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) విజయవాడ, హైదరాబాద్. 24 గంటలు వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 94413 84123, 94413 86123.

HEALTH CARE

ఆయుర్వేదం

■ ఉబ్బసం,ఆయాసం నడుస్తున్నా,భోజనం చేసిన ఆయాసానికి, మూత్రపిండాలు పనిచేయక రక్తంలో క్రియాటిన్ శాతం తగ్గడానికి మోకాళ్ళ నొప్పులకు, షుగర్‌కు మూలిక వైద్యం. Cont: 9441289049

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ An ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ ప్రముఖ గోవా, బ్యాంకాక్ టూరిజం కంపెనీ నందు పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు, స్టూడెంట్స్, వాలంటీర్లకు అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 96761 23463

■ గుంటూరులోని ప్రముఖ DDUGKY Skill Developement Institute నందు వర్క్ చేయుటకు M.S.Office, Electrical & Electronics, Spoken English ట్రైనర్లు కావలెను. & ప్రముఖ Infra కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన లేడి టెలికాలర్స్ కావలెను. 8123484041, 9985443358

■ పట్టాభిపురంలోని ప్రముఖ ఛానల్ నందు పని చేయుటకు తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ తెలిసిన DTP ఆపరేటర్ మరియు యాంకర్స్ కు మహిళా అభ్యర్థులు కావలెను. Ph: 88853 47399

■ మా కంపెనీ 4 P ప్రొఫైల్ ప్రొడక్ట్ ప్లాన్ ప్రాఫిట్ గురించి కనీసం 30 మందికి చెప్పడం ద్వారా నెలకు 15 పైన ఆదాయం సంపాదించే అవకాశం. సంప్ర: 9959949837

■ మా కంపెనీలో అసోసియేట్‌గా జాయిన్ అయ్యి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్‌తో నెలకు అధిక ఆదాయాన్ని పొందండి. కనీస విద్యార్హత SSC ఫ్రీడెమో కొరకు సంప్ర: 9550684711

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం+భోజన సౌకర్యం సంప్రదించండి: 9573271161, 8143198968

■ తెనాలిలోని SLN లాజిస్టిక్ నందు పనిచేయుటకు ఆఫీస్‌క్లర్క్ (M) డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి: 7386214432, 7989939196

■ గుంటూరు శ్రీనివాసరావుపేట, 60 అడుగుల రోడ్డులోని ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు పని చేయుటకు లేడీస్టాఫ్ కావలెను. సంప్ర: 9014500495

■ జీతం నెలకు 12000 - 15000 రెడీమెడ్‌లో సేల్స్ అనుభవం గల స్టాఫ్ కావలెను. చిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. 6300435839

■ గుంటూరు లోకల్ స్కూల్‌లో పని చేయుటకు ఆయాలు, వాచ్‌మెన్ మరియు బస్సు/ వ్యాను డ్రైవర్లు కావలెను. 9248752265

■ SRK/ GNT న్యూస్ ఛానల్‌లో పని చేయుటకు మార్కెటింగ్ Executives M/F వెంటనే కావలెను. Ph: 9010272829

■ గుంటూరు సిటీ నందు RTC బస్టాండ్ దగ్గరలో సెక్యూరిటీగార్డ్స్‌గా పనిచేయుటకు డ్యూటీ 12గం॥ జీతం 14000/-ఆటోనగర్ ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 11000/- + భోజనం కలదు. 9014799522, 8985250265

■ Wanted Qualified Trained Lady Teachers for Nursery, LKG and English Teacher for Primary School. Shiny Kids, Vidya Nagar, Guntur. Ph: 8790445999

■ Kanna Schools require teachers to teach Computers, Physical Science; Science and Maths fo lower classes, Mother teachers and Care-takers. Ph: & Whatsapp: 9440644246

■ అనుభవం కలిగిన సెక్యూరిటి గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. మంచి జీతం+ ESI+PF ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9059682297, 9177744226

■ ప్రముఖ MNC కంపెనిలో ఆకర్షణీయమైన జీతంతో పనిచేయుటకు 10th-డిగ్రీ విద్యార్హత గల అభ్యర్థులు కావలెను. 8500396460, 0863-3515201

■ DCA, DTP, Tally, C, Java పైథాన్స్‌కు ప్రాక్టీస్, ఇంగ్లీష్, హిందీ, మాథ్స్, సైన్స్, 10th వరకు ట్యూటర్స్, రిసెప్షనిస్ట్(P/F) రిసెప్షనిస్ట్ కావలెను. 4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024439

■ టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివిన స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్, కంప్యూటర్ DCA, DTP, Tally, C, Java పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్ ఇవ్వబడును.4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024439

■ Wanted Computer Operator గుంటూరు సిటీ, జిన్నాటవర్ సెంటర్ లాయరు ఆఫీసు నందు కంప్యూటర్ పై ఇంగ్లీషు టైపు చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98482 34919

■ సిటీ జంబో జిరాక్స్ 9/1 అరండల్‌పేట గుంటూరులో పనిచేయుటకు 10th/ఇంటర్ చదివిన యువతి యువకులు కం॥ఆపరేటర్స్ (Male) గుంటూరు లోకల్స్ మాత్రమే. 9441065559

■ Wanted Female HR With Computer knowledge & male nursing staff, Cashiers 2-3y Exp. in Hospital Management ✆ 9030213662,6302848852

■ నరసరావుపేటలోని కొండవీడు ENT హాస్పిటల్స్ నందు స్టాఫ్ కావలెను. (నర్సింగ్ స్టాఫ్ B.Sc/GNM)Pharmacy Staff, OT Staff అనుభవాన్ని బట్టి జీతం ఇవ్వబడును. సం॥ 7013601239, 8886379089

■ సత్తెనపల్లి నందు ప్రముఖ ట్రేడ్స్ కంపెనీలో వర్క్ చేయుటకు వ్యాపారఅనుభవంగల సీనియర్ గుమస్తాలు, సీనియర్ కారు డ్రైవర్లు, కంపెనీలో ఇంట్లో పని చేయుటకు భార్యభర్తలు కావలెను ✆ 9440248483

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత:10th జీతం:7000-10000. ప్రదేశం:గుంటూరు బస్టాండ్.సంప్ర॥ ✆ 8297923754

■ గుంటూరు పట్టాభిపురంలోని సైబర్ నెట్ నందు పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. అర్హత:10th జీతం:8000 ✆ 7386600033

■ గుంటూరు సిటీలోని ప్రముఖ గ్యాస్ కంపెనీ నందుపనిచేయుటకు డెలివరీబాయ్స్ కావలెను సొంత ఆటో గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైనజీతం ✆ 9000369657, 9110734255

■ Urgent need Mother Teachers English, Physics, Chemistry, Social and Vice Principals for Reputed Schools. 8885356929

■ సత్తెనపల్లి ఆఫీస్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ. బేసిక్ కంప్యూటర్ నాలెడ్జి సంప్ర॥ 7013894058

■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, వడ్లమూడి సమీపంలోని ప్రముఖ మిల్క్ డైరీలో మా సంస్థ తరుపున పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటి ఆఫీసర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సె॥గార్డ్స్ కావలెను. సూపర్‌వైజర్స్, ఆఫీసర్స్ అర్హతలు: వయస్సు 30-45సం॥ ఇంటర్/డిగ్రీ, ఎత్తు 05.06 పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: 23-45సం॥, 10th, ఎత్తు 05.05 పైన లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఉ॥ 11గం. నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సత్యా ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 7095125556,0863-2351898

■ పిడుగురాళ్ళలోని సిమెంట్ ఫ్యాక్టరీలో 12గం॥ డ్యూటీ చేయుటకు 5సం॥ అనుభవం గల సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. జీతం 15వేల పైన, అర్హత 10th, రూం+ PF+ESI వ॥23-45సం॥ 9100097782, 9000796595

■ గుంటూరులో చదల నివారణ పని చేయుటకు వర్కర్స్ పురుషులు కావలెను. వయస్సు 18-40, టైమ్: 9am-6pm. సంప్ర॥ 7013674154

■ MBIT కంపెనీలో సాఫ్ట్‌వేర్ / హార్డ్‌వేర్‌లో ట్రైనింగ్ యిచ్చి జాబ్ ఇప్పించబడును. Qul: Any Degree/B.Tech. సంప్ర॥ 5/4 అరండల్‌పేట, గుంటూరు. 9700600672, 7799586277

■ మా ఆఫీసు తరుపున వివిధ నగరాలలో ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. సంప్ర॥ 8686563557, 8801153044

■ కావలెను: Vicks & Tide Company నందు పని చేయుటకు గుంటూరు, నరసరావుపేట, గురజాల, బాపట్ల, సత్తెనపల్లిలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) with any Degree, Salary 20K (2 వీలర్ తప్పనిసరి). నరసరావుపేట, గురజాల, బాపట్ల, సత్తెనపల్లిలో మర్చండైజర్స్ కావలెను. 10th Qualification, Salary: 12K to 13K (2 వీలర్ తప్పనిసరి). గుంటూరు, గురజాల, బాపట్ల, సత్తెనపల్లిలో డెలివరీ బాయ్స్ కావలెను. తెనాలి, గురజాలలో కంప్యూటర్ ఆపరేటర్ with any Degree and good Excel knowledge కావలెను. ✆ 82973 12348, 95812 34542, 95812 34504

■ బాలాజీ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) VJA, HYD. శ్రీమంతుల ఇళ్ళలో ముసలివారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్/నర్సులు కావలెను భో+ వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 94413 81678, 94413 82678

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అడ్మిన్స్, టీమ్‌లీడర్స్, మేనేజర్లు, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్ 10th ఆపైన చదివిన 20-50 సం. కలిగిన M/F కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. VRS, Ex. ఆర్మీ వారికి ప్రాధాన్యత ✆ 9441381122, 9440841122

■ వివిధ మార్కెటింగ్ యాక్టివిటీస్ చేయుటకు డోర్ టు డోర్ క్యాంపెన్ చేయుటకు యువతులు 10 మంది కావలెను. ఆసక్తి కలవారు సంప్ర: ✆ 75694 78729

■ రామకృష్ణ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) VJA, HYD. శ్రీమంతులల ఇళ్ళలో ముసలివారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్/నర్సులు కావలెను భో+ వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 94413 84123, 94413 86123.

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు అకౌంటెంట్స్, అడ్మిన్స్, మేనేజర్లు స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, మార్కెటింగ్ టీం, అడ్మిన్స్, మేనేజర్లు, అకౌంటెంట్లు, టీమ్ లీడర్లు, సూపర్‌వైజర్లు, 10th ఆపైన చదివిన 25-50 సం॥రాలు కల్గిన స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15-16వేలు. ✆ 8247500792, 8247500683.

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122

■ స్టార్‌హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు, బేబీకేర్ ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- నుండి 35,000/- రూం + భోజనం ఉచితం. ఫోన్: 94904 82881

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736326.

■ సువర్ణభూమి రియల్‌ఎస్టేట్ (గుంటూరు) నందు (డోర్ టు డోర్) మార్కెటింగ్ చేయుటకు (M/F) కావలెను. Age: 18 to 30Yrs. ✆ 80743 50428, 83418 58665

■ బజాజ్ అనుబంధ సంస్థ నందు రికవరీ కలెక్షన్ అనుభవం ఉన్న Male Candidate కావలెను. Salary or Commission ✆ 95538 51243

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ: 9640648899

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్: 9618802390, 9912611122

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్: 8019117633